
# నవభూమి

## జిల్లా అనుబంధం

06 జులై,2025 ఆదివారం పేజీలు:9

www.epaper.navabhoomi.in



## అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక

**అశ్వారావుపేట టౌన్ జూలై 5 నవభూమి:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అశ్వారావుపేట కు చెందిన ఐదుగురు విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటి కి, ఒక విద్యార్థి మహబూబ్ నగర్ ట్రిపుల్ ఐటికి ఎంపిక అయ్యారు. ఈ మేరకు బాసర ట్రిపుల్ ఐటి పరిపాలనాధికారి శుక్రవారం విడుదల చేసిన జాబితాలో అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన గుంజ శాంతి, కొండపల్లి కీర్తిశ్రీ, మదరబోయిన ఊహ, గుజ్జుల శైలజ, ఏనుగుల అఖిల నల్లబోతుల విజయలక్ష్మి లకు 5సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ బి.టెక్ ప్రోగ్రాం కు ఎంపిక అయినట్లు ధృవీకరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత తెలిపారు. ఇష్టపడి చదివితే అనుకున్నది సాధించవచ్చునని విద్యార్థినీలు నిరూపించారని వారిని తీర్చిదిద్దుటలో శ్రమించిన ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు. ఒకే పాఠశాల నుండి ఇంతమంది ఉన్నత స్థాయి చదువులకోసం ట్రిపుల్ ఐటి కు ఎంపిక కావడం పాఠశాల ఉపాధ్యాయుల బోధనకు, వారిని సమన్వయపర్చడంలో ప్రధానోపాధ్యాయురాలు హరిత కృషికి నిదర్శనమని తల్లిదండ్రులు హర్షంవ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఉపాధ్యయులు విద్యార్థినీలను అభినందించారు.

# మంత్రి పొంగులేటి పర్యటన

- నేడు కొత్తగూడెం నియోజకవర్గంలో
- మంత్రి పొంగులేటి పర్యటన
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణి

**కొత్తగూడెం క్లబ్‌లో ఇళ్ల పట్టాల కార్యక్రమం**

**కొత్తగూడెం జులై 5 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం కొత్తగూడెం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం ఉదయం 7 గంటలకు ఖమ్మంలోని తన నివాసం నుండి బయలుదేరి రోడ్డు మార్గం ద్వారా 11 గంటలకు కొత్తగూడెంలోని కొత్తగూడెం క్లబ్ కు చేరుకొని ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్, మండలాలకు చెందిన లబ్ధిదారులకు అలాగే ఎస్ఆర్టి కోటర్స్, మాయాబజార్, వనమా కాలనీ, నిర్వాసితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు కొత్తగూడెం నుండి బయలుదేరి లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చేరుకొని అక్కడ హై లెవెల్ వంతెనకు (సీతారాంపురం -రూప్ల తండా వెళ్లే దారిలో) శంకుస్థాపన చేస్తారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని చింతపెటిగూడెం హై లెవెల్ వంతెనకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2:30 కు లక్ష్మీదేవిపల్లి నుండి బయలుదేరి పాల్వంచ, కొత్తగూడెం లలో ఏర్పాటు చేసిన కొన్ని ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు పాల్వంచ నుండి బయలుదేరి ఖమ్మం జిల్లాకు వెళ్తారు.





# మణుగూరులో బడి బస్సు భద్రమేనా?

- చిన్నారుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు

**మణుగూరు జులై 5 నవభూమి ప్రతినిధి:** బడికి వేళ అయింది. ఉదయాన్నే చకచకా రెడీ అయిన చిన్నారులు భుజాన బ్యాగ్‌లు వేసుకొని, బస్సు కోసం రోడ్డుపైకి పరుగులు తీస్తుంటారు. బస్సు రాగానే ఎక్కి బడికి వెళతారు. అయితే ఈలోపు బస్సు ఆగిపోతే.. అందులోని చిన్నారులు, ఇంటివద్ద తల్లిదండ్రులకు టెన్షన్ తప్పదు. అందుకే పాఠశాలకు పంపే తల్లిదండ్రులు తప్పనిసరిగా చిన్నారుల బస్సులు, ఆటోలు కండీషన్‌లో ఉన్నాయా? లేవా? సరి చూసుకోవాలని విద్యావేత్తలు పేర్కొంటున్నారు. మణుగూరు మండలంలో పలు విద్యాసంస్థలపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని పాఠశాల యాజమాన్యాలు దృష్టి సారించకపోవడం వల్ల బస్సు డ్రైవర్లు అతివేగంగా నడపడం వల్ల బడి పిల్లల సేఫ్టీ పై నీలి మేఘాలు అలుముకున్నాయి. పిల్లల జీవితాలు ప్రామాణికంగా తల్లిదండ్రుల ఉద్దేశంతో ఫీజుల రూపంలో రూ.వేలు ఖర్చుచేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపుతున్నారు. కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారించకుండా పిల్లలు నిత్యం ఇంటి నుంచి పాఠశాలలు, కళాశాలలకు రాకపోకలు సాగించే బడి బస్సుల సామర్థ్యం పైన దృష్టి సారించాల్సిన అవసరం ఎం తైనా ఉంది. వీరే కాకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు వాటి నిర్వహణ మరియు బస్ డ్రైవర్లు జాగ్రత్తలు తీసుకుంటే విద్యార్థుల ప్రయాణం సురక్షితమవుతుంది. పాఠశాలలు తెరిచారు. కళాశాలలు తెరిచారు. విద్యార్థులు ఆనందంతో తాము మరో తరగతిలోకి వెళ్లామంటూ మురిసిపోతూ పాఠశాల, కాలేజీలకు వెళ్తున్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని కలలు కంటున్నారు. తాము ఎంత కష్టపడినా ఆ కష్టం తమ పిల్లలకు కలగకూడదని ఆరాటపడుతున్నారు. తాహతుకు మించి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్నారు. ఇదే అదనుగా తీసుకున్న కొన్ని ప్రైవేటు కాలేజీలు, పాఠశాలల యజమానాలు అరకొర వసతులతో విద్యను



అందిస్తున్నారు. మరోవైపు ఫిట్‌నెస్ లేని బస్సులతో, అర్హత లేని డ్రైవర్లతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. బస్సు డ్రైవర్ల అతివేగం వలన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతూ తల్లిదండ్రుల మనోవేదనకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా పాఠశాల యాజమాన్యాలు బస్సు డ్రైవర్ల నిర్లక్ష్య అతివేగానికి అడ్డు కట్ట వేసి పిల్లల జీవితాలలో వెలుగు నింపాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆకాంక్షిస్తున్నారు.

**ప్రమాదకరంగా ఆటోలో విద్యార్థులు..**

కొంతమంది స్కూలు ఆటో డ్రైవర్లు విద్యార్థులను తమ పక్కనే కూర్చోబెట్టుకోవడం వల్ల డ్రైవింగ్ చేయడం కష్ట మని ప్రమాదాలు జరుగుతాయని తెలిసినా ఇవేమి తమ కు పట్టవన్న ధోరణిలోనే తమ పక్కనే విద్యార్థులను ఎక్కించుకుని ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. చాలామంది ఆటోలకు ఇన్సూరెన్స్ కట్టడం లేదని తెలుస్తోంది. ప్రతి వాహనానికి థర్డ్‌పార్టీ ఇన్సూరెన్సు ఉండి తీరాల్సిందే. పోలీసులు, రవాణాశాఖ అధికారులు తక్షణం చర్యలు చేపట్టి విద్యార్థులకు ఎలాం టి ప్రమాదాలు జరగకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అధికారులు మండల స్థాయిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బస్సు డ్రైవర్ల అతి వేగానికి అడ్డుకట్ట వేసి నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జూలై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

# విశ్వశాంతికి మూడేళ్లుగా బాసర ట్రిపుల్ ఐటీలో స్థానం, తాజాగా అర్షియాకు స్థానం



**సత్తుపల్లి, నవభూమి, జులై 5 :**పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం విద్యార్థులు గత మూడు సంవత్సరాలుగా చదువుల తల్లి సరస్వతి దేవి నెలకొన్న బాసర ట్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. ఈ హ్యాట్రిక్ విజయంతో పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తుంది.తాజాగా శుక్రవారం రాత్రి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో విశ్వశాంతి విద్యార్థిని ఎండి. అర్షియా ( ఎస్ఎస్సి 569 మార్కులు ) బాసర ట్రిపుల్ ఐటీ లో స్థానం సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు . గతవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ట్రిపుల్ ఐటీ ఫలితాలలో సైతం హర్షియకు స్థానం లభించడం విశేషమ న్నారు. ఈ సందర్భంగా శనివారం అర్షియాను విశ్వశాంతి ఉపాధ్యాయులు అభినందించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో గత సంవత్సరం బిందు హాసిని (10/10 %+ూా%) , అంతకు ముందు సంవత్సరం సాదియా( 10/10 జీపీఏ) సీట్లు సాధించారు. బాసర ట్రిపుల్ ఐటీ లో సత్తుపల్లి మండలం నుండి కేవలం విశ్వశాంతి విద్యార్థులు మాత్రమే గత మూడేళ్లుగా సీట్లు సాధిస్తున్నారని ఆయన వివరించారు.

# గార్లలో శోభాయమానంగా పూరీజగన్నాథ్ రథయాత్ర



**గార్ల, నవభూమి, జులై 5:** పూరీ జగన్నాథ్ రథయాత్ర మండల కేంద్రమైన గార్ల లో శనివారం ఎంతో శోభాయమానంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన రథం పై అలంకృతులైన దేవాత మూర్తుల విగ్రహాలను ప్రతిష్టింపజేసి మేళతాళాలు, కోలాటం, ఆడమగ అనే తారతమ్యం లేకుండా నృత్యాలు చేస్తూ గార్ల పురవీధుల్లో ఊరేగించారు. గార్ల పుట్టకోట బజారులోని రామాలయం నుంచి ప్రారంభమైన రథయాత్ర హరిహర మహెూద శంభో శంకర, హరే హరే రామా, హరే హరే కృష్ణ అనే భక్తుల నినాదాలతో గార్ల లోని వీధులన్ని మార్మోగాయి.భారీ సంఖ్యలో పాల్గొన్న భక్తులు దేవతామూర్తుల దర్శించుకొని పూజలు చేశారు. రథయాత్ర లో పాల్గొన్న భక్తులందరికీ గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, మరికొందరు దాతల సహకారంతో శ్రీ రామ దండు 108 కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు

# త్యాగాలకు ప్రతీక అయిన మొహర్రం: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** మొహర్రం సందర్భంగా కర్బాలా యుద్ధంలో ప్రాణ త్యాగాలు చేసిన వారిని తలచుకుందాం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మల్లాపూర్ నాచారం రోడ్ వద్ద గల చాంద్ పాష దర్గా లో జరిగిన మొహర్రం వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన వారి త్యాగ నిరతిని కొనియాడదాం. మొహర్రం వందనాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్,ఆశు భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయండి

## ■ మున్సిపల్ కార్మిక సంఘాల జెఎసి



**ఖమ్మం నవభూమి జూలై 5:** మోడీ ప్రభుత్వం దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా జూలై 9 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్యాణం వెంకటేశ్వర్లు, తుమ్మా విష్ణువర్ధన్, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోట రామాంజనేయులు, గాదె లక్ష్మినారాయణ, ఎఏ.ఐ.టి.యూ.సీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఏ.ఐ.టి.యూ.సీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు, టి.యు.సి.ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య, బి.ఆర్.టి.యు జిల్లా నాయకులు యం.డి.వై.పాషా, ఐ.ఎన్.టి.యు.సి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు యం. జయరాజు మాట్లాడుతూ. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. మోడీ పాలనలో గత 10 ఏళ్ళుగా స్వదేశీ, విదేశీ పారిశ్రామికవేత్తల ఆర్థిక ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడ్లను తెచ్చారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించేందుకు, పని భారం పెంచేందుకు మోడీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని వివిధ రంగాల్లో కార్మికుల హక్కుల కోసం వారికి అండగా నిలిచేందుకు యూనియన్లు పెట్టుకునే హక్కును బిజెపి ప్రభుత్వం నిరాకరిస్తుందని కనీస వేతనాలు, సమాన పనికి సమాన వేతనం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ. 26,000/-లు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులకు చట్టబద్ధ ఆదేశాలను, న్యాయస్థానాల తీర్పులను బుట్టదాఖలు చేస్తున్నారని విమర్శించారు. కార్మిక సంక్షేమం, సాంఘిక భద్రత, ఉపాధి, ఉద్యోగ రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలోనే జులై 9న జరిగే సమ్మెను మున్సిపల్ కార్మికులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జినక శ్రీను, నగర కార్యదర్శి దొడ్డ నర్సింహారావు, రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు నగర నాయకులు తూరిగంటి వెంకటేశ్వర్లు, ఏ.ఐ.టి.యు.సి నగర నాయకులు నాగమణి, టి.యు.సి.ఐ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు ధర్మయ్య, యూగేందర్,రవి, నర్సయ్య, రాధ, ఐ.ఎన్.టి.యూ.సి మున్సిపల్ కార్మిక సంఘం నగర నాయకులు సుజాత, హేమలత, బి.ఆర్.టి.యు నగర నాయకులు సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారుల కోసం కార్మిక వర్గాన్ని బలి చేస్తున్న కేంద్రం

## ■ నాలుగు లేబర్ కోడ్లన్నీ వెంటనే రద్దు చేయాలి

## ■ సమ్మె పోస్టర్స్ ఆవిష్కరణ



**సత్తుపల్లి నవభూమి జులై 5 :** పెట్టుబడిదారుల కోసం కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గాన్ని బలి తీసుకుంటుందని పి ఎస్ సి డబ్ల్యు యు రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ అన్నారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను తీసుకురావడం జరిగిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను అమలు చేయడం కోసం నూతన మార్కెట్ విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్పొరేట్లకు అనుకూల విధానాలను అమలు చేసేందుకు తీవ్రమైన కృషి జరుపుతుందన్నారు. వీటిని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా కార్మిక, రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఈనెల తొమ్మిదిన సార్వత్రిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జయప్రదం కోసం కార్మిక వర్గం రైతాంగం సమ్మెలో పాల్గొనాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ పిలుపునిచ్చారు. శనివారం సింగరేణిలో సమ్మె పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత మూడున్నర శతాబ్దల లో కేంద్రంలోని పాలకవర్గాలు కార్మిక హక్కులపై ఏదో ఒక స్థాయిలో నిరంతరం దాడి చేస్తూనే ఉన్నారన్నారు. అధికార పార్టీలకు పూర్తి మెజార్టీ లేకపోయినా ప్రతిపక్షంలో ఉన్న బూర్జ్వా పార్టీల సహకారంతో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాల అమలుకు తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం మతోన్మాద పాలకులు ఈ నాలుగు కోడ్స్ అమలుకు సిద్ధమవుతుందన్నారు. ప్రభుత్వం అనుసరించే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు ఉపసర్వించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్నికోరారు . మన ముందు తరాల వారు అనేక త్యాగాలు చేసి రక్తం చిందించిన ఫలితంగా అనేక హక్కుల సాధించుకున్నామ న్నారు. ఈ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడాలని శరత్ పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం నెలకు రూ 26000 గా నిర్ణయించాలన్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. నెలకు కనీస పెన్షన్ కార్మికులకు 9000 ఇవ్వాలన్నారు. అసంఘటిత కార్మికులు, వ్యవసాయ కార్మికులతో సహ అన్ని తరగతుల కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, కనకయ్య, జి శ్రీను, వై సుందర్ రావు, కే ఆనందరావు, బి వెంకటేశ్వర్లు, కే శ్రీను, ఎస్.కె అప్రోచ్, ఈ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ చంద్రరావును ఘనంగా సత్కరించిన బట్టు నాగేశ్వరరావు

**కామేపల్లి, నవభూమి,జూలై 5 :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అ ధ్యక్షులుగా రామచంద్రరావు శనివారం పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా భారత ప్రభుత్వ టెలికామ్యూనికేషన్ హైదరాబాద్ అడ్వైజరీ కమిటీ సభ్యులు,గిరిజన మోర్చా రా ష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ భట్టు నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సత్కరించారు.పుష్పగు చ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భ ట్టు నాగేశ్వరరావు మాట్లాడు తూ రానున్న సార్వత్రిక ఎన్ని కలలో తెలంగాణలో అత్యధిక సీట్లు గెలుపొంది ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వని బలప రిచే విధంగా బిజెపి రాష్ట్ర సీని యర్ నాయకులు,కార్యకర్తలు, బిజెపి కుటుంబ సభ్యులంద రూ కలిసిమెలిసి పనిచేసి తె లంగాణ గడ్డపై బిజెపి జెండా రెపరెపలాడేలా మార్గదర్శకం చూపాలని,యువతకు పెద్దపీ ట వేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో వివిధ ప్రముఖులు మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెం ట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు,మేడ్చల్ కంటెస్టెంట్ ఎమ్మె ల్యే సుదర్శన్ రెడ్డి,గిరిజన మో ర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్,మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మురళీధర్ గౌడ్,



రాష్ట్ర సీనియర్ నాయకులు విక్రమ్ రెడ్డి,గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్, సురేందర్,గిరిజన మోర్చా రా ష్ట్ర కమిటీ సభ్యులందరి తో కలిసి రామచంద్రరావు ని ఘనంగా సన్మానించారు.

## రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలి



**గార్ల, నవభూమి, జులై 5:** రైతులు ప్రతి ఏటా పంట మార్పిడి విధానాన్ని అవలంబించడం అలవర్చుకోవాలని, దీని వల్ల అధిక దిగుబడులు సాధించడం తో పాటు ఆదాయం రెట్టింపు అవుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి కావటి రామారావు, డోర్నకల్ ఉద్యానవన శాఖాధికారి శాంతి ప్రియ రైతులకు సూచించారు. గార్ల మండలం బుద్ధారం గ్రామంలో రైతులు సాగు చేస్తున్న అయిల్ ఫాం పంట క్షేత్ర సందర్శన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట మార్పుతో భూసారం కాపాడుకోవడంతో పాటు అయిల్ ఫామ్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని తద్వారా నికర లాభం చేకూరుతుందని, ప్రతి రైతు విధిగా పంట మార్పులు చేసుకోవాలని, వడగండ్ల వర్షాలతో ఇబ్బందులు ఉండవని, దీనికి ప్రభుత్వం విత్తనాల పంపిణీ లో రాయితీనిస్తుందని వారు పేర్కొన్నారు. ఎకరాకు పదకొండు వేల 600 రూపాయలు, అంతర్ పంటలకు ఏడాదికి నాలుగు వేల 200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల రాయితీ యాభై ఒక వేయి రూపాయల లభిస్తుందని, రైతులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు ఫోన్లు అప్పగించిన ఎస్సై




**ఎర్రుపాలెం, నవభూమి, జులై 5:** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో ఫోన్లు దొంగలించబడడంతో బాధితులు ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసులు నమోదు చేసి ఎస్సై ఎం రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎంక్వైరీ చేసి వాటిని పట్టుకొని బాధితులకు శని వారంఅందజేశారు. ఎర్రుపాలెం,రాజుపాలెం,తెల్లపాలెం,సకినవీడు గ్రామాలకు చెందిన బాధితులు తమ ఫోన్లు పోయిన వని పోలీస్ స్టేషన్కులో దరఖాస్తు చేసు కొనగా అట్టి ఫిర్యాదిపై ఎస్సై ఎం రమేష్ కుమార్ స్పందించి తగు చర్య నిమిత్తము అట్టి బాధ్యతలను కానిస్టేబుల్ ఉపేంద్ర కృష్ణకు అప్పగించారు. అట్టి మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసి సంబంధిత బాధితులకు ఎస్సై రమేష్ కుమార్ సమక్షంలో అప్పగించారు.

## 48 మంది లబ్ధిదారులకు 22 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చెసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు - నవభూమి ప్రతినిధి-** నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తంగా నిలుస్తోందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు సంబంధించిన 48 మంది లబ్ధిదారులకు మంజూరైన 22 లక్షల 10 వేల రూపాయల విలువైన చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.

# బేబీమూన్‌లో హ్యాపీనెస్ క్లాసులు



**ఖమ్మం, నవభూమి జూన్ 5:** నోబ్యాగ్ డే సందర్భంగా బేబీమూన్ హైస్కూల్ లో శనివారంహ్యాపీనెస్ క్లాసెస్ అనే ఉత్సాహభరితమైన, ఆనందకరమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం సరదాతోకూడిన పాఠ్యేతర, సహపాఠ్య కార్యకలాపాల ద్వారా అభ్యాసాన్ని జీవం పోయడానికి రూపొందించబడింది. ఈ సెషన్లు ప్లేవే పద్ధతి ద్వారా నిర్వహించబడ్డాయి, ఇది సమగ్ర అభివృద్ధి మరియు అర్థవంతమైన భావుకతను ప్రోత్సహించే, ఒత్తిడి లేని అనుభవాన్ని అందిస్తుంది. ఈ సందర్భంగా వివిధ రకాల ఇండోర్, అవుట్డోర్ ఆటలతోపాటు సృజనాత్మకత, జట్టుకృషి, భావోద్వేగ శ్రేయస్సును పెంపొందించే అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక విభాగాలలో సృజనాత్మక వ్యక్తీకరణ, ఆనందకరమైన ప్లే వే తరహా కార్యకలాపాల వంటి ఆకర్షణీయమైన కార్యక్రమాలను నిర్వహించారు. హైస్కూల్ విభాగంలో వ్యక్తిగత పెరుగుదల మరియు స్థితిస్థాపకతపై దృష్టి సారించే మైండ్‌ఫుల్ లైఫ్ స్కిల్స్ వర్క్షు, ఇంటరాక్టివ్ రోల్ ప్లేలను నిర్వహించారూ. ఈ కార్యక్రమంలో బేబీమూన్ కరస్పాండెంట్ శ్రీకేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్, ఇన్చార్జ్ కేసా కళ్యాణి, ప్రాథమిక, ఉన్నత పాఠశాల విభాగాల నుండి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



కరస్పాండెంట్ కేశవీరన్న మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి రంగానికి ఒక ప్రత్యేక విషయం ఉందనీ కానీ సంతోషంగా ఎలా జీవించాలో పాఠ్యపుస్తకం లేదన్నారు. ముందుగా చదువుకో తర్వాత జీవితం నీకు నేర్పుతుంది అని ప్రజలు తరచుగా అంటారనీ, అయితే నిజంగా ఎలా జీవించాలో నేర్చుకునే ముందు, జీవితం తరచుగా కర్పూరం లాగా జారిపోతుందన్నారు. మనకు మొదటగా ఆనందాన్ని నేర్పేది తరగతి గదిలోనే అని దీనికి పునాది హ్యాపీనెస్ క్లాసుల వెనుక ఉందన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పాఠశాలలు స్వీకరించిన ఉద్యమం అని నేడు బేబీమూన్ దానిని ఆచరించటం గర్వంగా ఉందన్నారు. ఈ విద్యాసంవత్సరం, 2025-26, బేబీమూన్ విద్యాసంస్థలకు ఒక కొత్త ప్రయాణాన్ని సూచిస్తుందనీ, అత్యాధునికపురోగతితో అభ్యాసాన్ని మారుస్తుందనీ పేర్కొన్నారు. స్మార్ట్ క్లాసెస్ పూర్తిగా ఏసీ అమర్చబడిన ఫ్రీ ప్రైమరీ తరగతి గదులు, సైన్స్, గణితం, అబాకస్, ఒలింపియాడ్, నీట్ తరహా ఫౌండేషన్ క్లాసెస్ ఫైర్ హైస్కూల్ విద్యార్థులకు బోధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పరివర్తన కార్యక్రమాలు ప్రతిభను పెంపొందించడం, ఆనందకరమైన అభ్యాసాన్ని ప్రేరేపించడం విద్యార్థుల సంతృప్తికరమైన భవిష్యత్తుకోసం సిద్ధం చేయడంలో సంస్థ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయనీ, నిజంగా ఈ సంవత్సరం ఖమ్మం విద్యారంగంలో ఒక చిరస్మరణీయ మైలురాయిగా బేబీమూన్ నిలుస్తుందని ఉద్ఘాటించారు.

# పాల్వంచలో సమ్మెను విజయవంతం చేయండి

■ **పాల్వంచలో 7న బైక్ ర్యాలీకి పిలుపునిచ్చిన కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు**

**పాల్వంచ టౌన్ జూన్ 5 నవభూమి ప్రతినిధి:** సమ్మె కార్మికుల జన్మహక్కు ఈ నెల 9వ తేదీన జరప తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను పాల్వంచలో విజయవంతం చేయాలని వివిధ కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు పిలుపునిచ్చారు. శనివారం పాల్వంచ సీపీఐ కార్యాలయంలో బండి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 9న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా పాల్వంచ పారిశ్రామిక ప్రాంతంలో సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. 44 లేబర్ కోడ్ లను 4 కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం అందచేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని, కార్మికుల 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరారు. పాల్వంచ పట్టణంలో 7వ తేదీన బైక్ ర్యాలి నిర్వహిస్తున్నామని, ఈ బైక్ ర్యాలీ లో కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ నుండి బండి నాగేశ్వరరావు, అన్నారం వెంకటేశ్వర్లు, వెంకట్రావ్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రైతు సంఘం నుండి ముత్యాల విశ్వనాథం, పూర్ణచందర్ రావు, ఐ.యన్.టీ.యూ.సీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ జలీల్, పాల్వంచ పట్టణ ప్రధాన కార్యదర్శి శనగ రామచందర్ రావు, సీ.ఐ.టీ.యూ సంఘం నుండి దొడ్డ రవి కుమార్ టి.యూ.సీ.ఐ. సంఘం నుండి వేల్పుల రమేష్, సీ.పీ.ఐ ప్రజా సంఘాల నాయకులు నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీను, చెన్నయ్య, మేక రాంబాబు, అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మోసపూరిత విధానాలపై చైతన్యం కావాలి -బండారి రమేష్

**కారేపల్లి, నవభూమి , జూలై 5:** ప్రధాని మోడీ కార్పొరేట్ మిత్రుల్కైన అదాని, అంబానీల అభివృద్ధిని దేశాభివృద్ధిగా బీజేపీ చూపుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారి రమేష్ విమర్శించారు. శనివారం కారేపల్లి మండలం గాంధీనగర్‌లో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగుతులు ప్రారంభమైనాయి. ఈకార్యక్రమంలో పాల్గని ప్రసంగిస్తూ దేశంలో నయాపాసిస్టు విధానాలను అవలంభిస్తూ దేశాన్ని బీజేపీ ప్రమాద అంచులోకి తీసుకవెళ్తుందన్నారు. ఒక వైపు మతోన్మాదం మరోవైపు కార్పొరేట్ శక్తులకు ప్రోత్సహం, సామాన్యుల విస్మరణ, కుల,మత, ప్రాంతీయ విద్యేషాలతో మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ప్రయివేటీకరణను పెంచి పోషించటంతో ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందన్నారు. పెరిగిన ధరలతో సామాన్యుల జీవన ప్రమాణం దెబ్బతింటుందన్నారు దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయని, యువత నిరుత్సహంతో పెడద్రోరణి పడుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాటవేత, అసంపూర్తి పనులు చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకై సీపీఐ(ఎం) ప్రజలను ఐక్యపరచి ప్రజా పోరాటాలను ఉదఅతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్‌గా కే నరేంద్ర వ్యవహరించగా ప్రారంభ సూచికంగా పార్టీ పతాకాన్ని సీనియర్ నాయకులు




కేశగాని రామ్మూర్తి ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, మండల నాయకులు వజ్జా రామారావు, భానోత్ బన్సీలాల్, కొండబోయిన ఉమావతి, కేశగాని ఉపేందర్, రేగళ్ల మంగయ్య, యనమనగండ్ల రవి, అజ్మీర శోభన్, ఎండి ఇస్మాయిల్, వల్లబోయిన కొండలరావు, భూక్య లక్ష్మణ, పోతర్ల నాగేశ్వరరావు, ఈసం సలీం, భాగం వెంకటప్పారావు, తలారి దేవప్రకాష్, కరపటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు

# కొత్త అధ్యక్షుడు సారథ్యంలో అధికారం ఖాయం

## నంబూరి రామలింగేశ్వరరావు



**సత్తుపల్లి, నవభూమి, జూలై 5 :** తెలంగాణలో బిజెపి రాష్ట్ర కొత్త అధ్యక్షుడు సాధ్యంలో అధికారం ఖాయమని ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామాలింగేశ్వరరావు అన్నారు. విద్యావంతుడు సీనియర్ అడ్వకేట్ విద్యాభ్యాసం నుంచి ఆర్ఎస్ఎస్ భావజాలంతో పెరిగి పార్టీలో కిందిస్థాయి నుంచి ఎదిగి నేడు రాష్ట్ర అధ్యక్షుడి పదవి అలంకరించిన రామచంద్ర రావు కు భారతీయ జనతా పార్టీ తరపున శుభాకాంక్షలు తెలిపారు. దేశం మొత్తం మోడీ పాలనలో సంక్షేమ పథకాల అమలులో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఎప్పుడు జరిగినా భారతీయ జనతా పార్టీకి ఓటు వేయడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు నాయకత్వంలో పార్టీ ఇంకా అభివృద్ధి చెంచుతుందన్నారు. తెలంగాణలో అధికారం చేపట్టడం ఖాయమన్నారు..సత్తుపల్లి నియోజకవర్గ వేంసూరు మండలం వెంకటాపురం అల్లుడుగా సత్తుపల్లి నియోజకవర్గం తో అవినా బావ సంబంధం ఆయనకు ఉందన్నారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు మాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్టా ప్రసాద్ వేంసూరు మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి




**ఎర్రుపాలెం, నవభూమి, జులై 5:** ఈ నెల 9వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీసభ్యులు దివ్వెల వీరయ్య కోరారు. ప్రధానిమోడీఅవలంబిస్తున్నకార్మికచట్టాల మార్పుల వలన ఉద్యోగ భద్రత కోల్పోతు న్నారనిదేశసంపదను ధనవంతులకు దోచి పెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారనివీరయ్య విమర్శించారు. మండలకేంద్రంలోని రామి శెట్టి పుల్లయ్య భవనము నందు ఈనెల 9 వ తారీఖున జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయడం కోసం అఖిల పక్షాల ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిపిఎం,కాంగ్రెస్ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ తారీకు జరగనున్న సమ్మె కేంద్ర ప్రభుత్వం ప్రజలపైమోపుతున్న భారాలకు,దాడులకు వ్యతిరేకంగా జరగనున్న ప్రజాపోరాటమని అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు తగ్గింపు సెక్యులర్ రాజ్యాంగ స్థానంలో మనువాదాన్ని తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ బిజెపి అమలు చేయాలని చూస్తున్న విధానాలను వాటి వలన ప్రజలకు జరిగే నష్టాలకు వ్యతిరేకంగా 9వ తారీఖున నిర్వహిస్తున్న సమ్మెలో అన్నిపార్టీలు పాల్గొని మోడీ అవలంబించబోతున్న విధానాలకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడియం శ్రీనివాసరావు, మెట్టు కృష్ణ,సిపిఎం పార్టీ నాయకులు సగుర్తి సంజీవరావు,గొల్లపూడి పెద్ద కోటే శ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య,దూదిగం బసవయ్య తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాలకు యువత బానిస కావద్దు

## ■ పివైఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు









**అశ్వరావుపేట జూలై 5 నవభూమి:** యువత డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల నుండి విముక్తి కావాలి అని శనివారం నాడు అశ్వరావుపేట మండలం దురదపాడు గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పాల్వంచ డివిజన్ జనరల్ కౌన్సిలింగ్ సభలో పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు అన్నారు. ఈ సందర్భంగా వాసం బుచ్చిరాజు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు వారి వైఫల్యాలను ప్రశ్నించకుండా యువతకు డ్రగ్స్ గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువతను బానిసలు చేస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించారు. దేశంలో కోట్లాదిమంది యువకులు, ఉపాధి లేక రోడ్లపై నిరాశలై తిరుగుతున్నారని యువతకు ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని వారు అన్నారు. పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు నిరుద్యోగులకు రూ.4వేలు భృతి చెల్లిస్తామని చెప్పి చెల్లించకుండా కాలయాపన చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, ఉద్యోగ భర్తీలో నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఉద్యోగ క్యాలెండరు ప్రకటించినా, ఉద్యోగాలు మాత్రం భర్తీ చేయడం లేదన్నారు. శకనీసం నిరుద్యోగ భృతి నాయనా అమలు చేయడం లేదని కాంగ్రెస్ పాలన రెండేళ్లు పూర్తి కావస్తున్న ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, నాటికి నిరుద్యోగ భృతి పై క్లారిటీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి నుప భాస్కర్ యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ...మత విద్వేషాలతో ప్రజల మధ్య వైరుధ్యాలు పెంచడం జరుగుతుందని దేశంలో రాష్ట్రంలో ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వారిని అడ్డుకోవడంలో యువత ముందుండాలని పిలుపునివ్వడం జరిగింది. యువత ఉద్యోగాలు లేక బెట్టింగ్లకు డ్రగ్సులకు బానిసలై తిరుగుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్రంలో లక్షలాది ప్రభుత్వ కొలువలు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని,శకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని నిత్యవసర ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని మహిళలపై అత్యాచారలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు వైఫల్యం చెందారని, పాలకులు అనుసరిస్తున్న విధానాలపై యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సభకు కాకా వెంకటేష్, కుంజా అర్జున్, సున్నం జగన్, అధ్యక్షత నిర్వహించగా సంఘ జిల్లా కార్యదర్శి కోర్స రామకృష్ణ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సంఘ నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పద్దం లక్ష్మణ్ రావు, బాడిష లక్ష్మణరావు లను ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారి సున్నం జగన్, కమిటీ సభ్యులుగా కుంజ అర్జున్, ఈసం అశోక్, కారం మల్లేష్, ఊకే మహేష్, ఓరుగంటి శీను లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సభలో యువతరాన్ని ఉద్దేశించి పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు భూలక్ష్మి, రైతు సంఘ మండల అధ్యక్షులు పండ ముత్యాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి ప్రగతిశీల యువజన సంఘం మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలను విభజించి పాలించడమే బీజేపీ లక్ష్యం

## ■ సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు






**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 5 :** దేశంలోని ప్రజలను విభజించి పాలించడమే బిజెపి లక్ష్యమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని పల్లెగూడెం పంచాయతీ పరిధిలోని రెడ్డిపల్లి గ్రామం వద్ద గల ఓ ఫంక్షన్ హాల్ లో ఖమ్మం రూరల్ మండల సీపీఎం శ్రేణులకు రాజకీయ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ శిక్షణ తరగతుల్లో భాగంగా మొదటి రోజు శనివారం పార్టీ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ గుంతేటి నాగయ్య ఆవిష్కరించారు. సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన క్లాసులో నున్నా నాగేశ్వరరావు రాజకీయ తీర్మానం అనే క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ...ప్రపంచ దేశాలు సైన్స్ వైపు పయనిస్తుంటే భారతదేశ మాత్రం తిరోగమనంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పిల్లలను ఇంగ్లీష్ మీడియంలో చదివిస్తూ విదేశాల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేపిస్తున్న బిజెపి నాయకులు దేశంలో పేద పిల్లలు ఇంగ్లీష్ భాష చదవద్దంటూ ఇంగ్లీషు భాషను హేళన చేస్తూ విమర్శిస్తున్నారన్నారు. దేశంలో ఏం జరుగుతుందో తెలియక అమాయక ప్రజలు గందరగోళంలో ఉన్నారని వివరించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి తమ పబ్బం గడుపుకోవడమే బిజెపి విధానమన్నారు. ప్రజలను మతం పేరుతో విభజించే మూడుసార్లు అధికారంలోకి వచ్చారని, ప్రజలు ఇప్పటికైనా కళ్లు తెరిచి రాబోయే ఎన్నికల్లో బిజెపికి గట్టి బుద్ధి చెప్పాలని కోరారు. దేశ స్వాతంత్ర పోరాటంలో ఎటువంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్, జన సంఘ్ నాయకులు నేడు దేశభక్తి వల్లేవేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, చరిత్రను వక్రీకరిస్తూ ప్రజలకు నిత్యం వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారని దుయ్యబట్టారు. రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ వేరే మతస్తులను శత్రువులుగా చిత్రీకరిస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ప్రజలంతా రాజకీయాలను అధ్యయనం చేయాలని కోరారు పార్టీ కార్యక్రమం–సీపీఎం విశిష్టత అనే అంశాన్ని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ క్లాస్ బోధించారు. సీపీఎం కార్యకర్తలు నిరంతరం అధ్యయనం చేస్తూనే పోరాటాలు చేయాలని తెలిపారు. సైద్ధాంతికంగా బలంగా ఉన్నప్పుడే శత్రువుకు సరైన రీతిలో సమాధానం చెప్పగలమన్నారు. ప్రతి ఒక్కరు మార్క్సిస్ట్ విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. ప్రపంచ రాజకీయాలను అధ్యయనం చేయాలన్నారు. రాజకీయాల్లో సీపీఎం పార్టీ విధానం, ఎత్తుగడలు, ప్రజా సమస్యలపై పోరాటాలు, ఆందోళనలు, గత చరిత్ర, భవిష్యత్తులో చేయబోయే పోరాటాలను కార్యకర్తలకు వివరించారు. కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ క్లాసుల్లో సీపీఎం నాయకులు నంద్ర ప్రసాద్, పొన్నెకంటి సంగయ్య, పీ.మోహన్ రావు, నందిగామ కృష్ణ, పెండ్యాల సుమతీ, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేశ్వరరావు, డివిజన్ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, శాఖా కార్యదర్శులు, శాఖ సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లలను జలాశయాల వద్దకు పంపించొద్దు

### వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే

### ఖమ్మం రూరల్ తాసిల్దార్ పి. రాంప్రసాద్



**ఖమ్మం రూరల్, నవభూమి, జూలై 5 :** పిల్లలను జలాశయాల వద్దకు పంపించవద్దని, వారి ప్రాణాలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఖమ్మం రూరల్ తాసిల్దార్ పి రాంప్రసాద్ అన్నారు. ఇటీవల మున్నేరు తదితర జలాశయాలలోని నీటిలోపలువురు పిల్లలు ప్రమాదవశాత్తు పడిపోయి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని తల్లిదండ్రులు, రైతులు, ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. జూలై, ఆగస్టు, సెప్టెంబర్ లో వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉన్నందున పిల్లలు మున్నేరు వాగు, చెరువులు, బావుల వద్దకు వెళ్లవద్దని కోరారు. అలాగే వర్షాలు వచ్చినప్పుడు వాగులు దాటడం, చెరువుల వద్ద సెల్ఫీలు దిగడం, ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటి చర్యల నేపథ్యంలో కూడా ప్రమాదాల సంభవించేఅవకాశం ఉన్నందున.. అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఈతకు వెళ్లడం, సెల్ఫీలు దిగడం, పశువులను చెరువులు, వాగుల వద్దకు తోలుకొని వెళ్లడం వంటివి ప్రోత్సహించవద్దని తల్లిదండ్రులను తాసిల్దార్ కోరారు

# శ్రీ వెంకటేశ్వరసేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం, నవభూమి,జులై 5:** జమలా పురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్న దాన సేవాసమితి ఆధ్వర్యంలోశనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు జమలా పురం గ్రామానికి చెందిన ఆలయ మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,సేవాసమితి ఉపాధ్యక్షురాలు గిరిజాలక్ష్మి పుట్టిన రోజులను పురస్కరించుకొని వారి వితరణతో అన్నదానం నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవా సమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు. అన్నదానం చేయదలచిన భక్తులు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగు తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థలదాత,గౌరవ అధ్యక్షురాలు కొడాలి విజయలక్ష్మి దేవి,సేవా సమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్,ఉపాధ్యక్షులు ఈశ్వర చంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్, కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,కాకు మాను లీలాకృష్ణ,లక్ష్మి, సోప్పవరపు శ్రీని వాసరావు,సేవాసమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు

# పాశమైలారం దుర్ఘటనలో మృతులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ

**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పాశమైలారంలో గత సోమవారం సంబంధించిన దుర్ఘటనలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం బొల్లారంలోని హనుమాన్ మందిరం నుండి గాంధీ బొమ్మ చౌరస్తా వరకు కొవ్వొత్తులు వెలిగించి శాంతి ర్యాలీ నిర్వహించారు.

# బానోత్ కిషన్ నాయక్ మహనీయుడు

■ సమాజానికి రోల్ మోడల్ అని కొనియాడిన వక్తలు








**కొత్తగూడెం జులై 5 నవభూమి ప్రతినిధి:** స్వర్గీయ బానోతు కిషన్ నాయక్ పెద్దకర్మ కార్యక్రమం పాల్వంచలోని తనుష్ గ్రాండ్ లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు సంస్కరణ సభకు హాజరయ్యారు. స్వర్గీయ కిషన్ నాయక్ సేవలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యమాలు చేశారని బంజారా జాతిని జాగృత పరచడానికి పాటలు పాడేవాడని,మంచి రచయిత, అనేక సేవా కార్యక్రమాలు చేశారని ముగ్గురు పిల్లల్ని డాక్టర్లను చేసి, బిందు పల్లవి, సింధుపల్లవి, రామ్ చరణ్, తో కూడా అనేక సేవా కార్యక్రమాలు చేయించారని, తన భార్య విజయలక్ష్మిని రాజకీయంగా ప్రోత్సహించారని, పిల్లల్ని ప్రయోజకుల్ని చేసి భర్త తండ్రి ఎలా ఉండాలో నేటి తరానికి ఒక రోల్ మోడల్ గా కిషన్ నాయక్ చరిత్రలో నిలిచిపోతారు. మహనీయుడు అంటూ గుర్తు చేసుకుని పలువురు కంటతడి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని), కోనేరు పూర్ణ, కొత్వాల శ్రీనివాస్, ఎడవల్లి కృష్ణ,గణేష్, అర్జున్ రావు, విగ్నేష్, కృష్ణ, వాసం రామకృష్ణ, శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు కాంపెల్లి కనకేష్, సింధు తపస్వి, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు రంగా కిరణ్, లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షులు లగడపాటి రమేష్, యుటిఎఫ్ నాయకులు దస్తగిరి, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు, న్యాయవాదులు, పార్టీలకతీతంగా, ప్రముఖులందరూ హాజరయ్యారు.

# నిరుపేద వైద్య విద్యార్థికి డాక్టర్ బాబురావు భరోసా

■ కళాశాల హాస్టల్ ఫీజు రూ.27 వేలు ఆర్థిక సహాయం






**కొత్తగూడెం జులై 5 నవభూమి ప్రతినిధి:** పేదల వైద్యునిగా...ఎంతో మంది అభాగ్యులకు ఉచితంగా వైద్య సదుపాయాలు సైతం అందించడంతో పాటుగా ఆపదలో ఉన్నారని ఎవరు తలుపుతట్టినా నేనున్నా అనే భరోసా ఇస్తూ.. తనవంతు చేయూత అందిస్తూ.. వైద్యులు అమృత మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ హాస్పటల్ డాక్టర్ బాబురావు ఆధ్వర్యంలో ఎన్నో మెడికల్ క్యాంపులు సైతం నిర్వహిస్తూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నిరసించే ఆదివాసీలకు, గిరిజనులకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని సైతం ఉచితంగా వారికి అందజేస్తున్నారు. ఈ నేపథ్యంలో అర్ధాకలితోనే వైద్య విద్యను అభ్యసిస్తూ.. ఒక్కపూట భోజనంతోనే సరిపెట్టుకుంటూ మిగతా రోజంతా పస్తులుంటూ ఎంబీబీఎస్ చదువుతున్న నిరుపేద విద్యార్థికి బాసటగా నిలిచారు డాక్టర్ బాబురావు. హాస్టల్ ఫీజు కట్టలేక ఒక్క పూట తిని రోజంతా కడుపుమాడ్చుకుంటున్న విద్యార్థికి రూ. 27వేలు ఆర్థిక సాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని ఎం.వెంకటాయపాలెం గ్రామానికి చెందిన నంద సాయి కిరణ్ వరంగల్‌లోకి కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. సాయికిరణ్ తమ్ముడు సాయి కార్తీక్ గుజరాత్‌లోని ఎన్ఐటీ సూరత్‌లో ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదువుతున్నాడు. సాయి కిరణ్ తల్లిదండ్రులు రోజూ కూలీకి వెళ్లనిదే పూటగడవని పరిస్థితి. దీంతో తన కుమారుడ్కెన సాయికిరణ్‌ను మంచి స్థాయిలో చూడాలన్న కోరిక ఉన్నా.. అటు హాస్టల్‌కు ఇటు కాలేజీ ఫీజులు కట్టలేని పరిస్థితి. సాయి కిరణ్ 2022 ఫిబ్రవరి నుంచి డిసెంబర్ 2024 వరకు కళాశాల హాస్టల్ ఫీజు రూ. 27000 చెల్లించాల్సి ఉంది. దీంతో ఒక పూట తింటూ మిగతా రోజంతా ఖాళీ కడుపుతోనే జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే యూనివర్శిటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో ఈ ఫిజు చెల్లిస్తేనే హాల్‌టికెట్ పొందే అవకాశం ఉంది. ఈ విషయం తన స్నేహితులైన డాక్టర్ మాధవి డీఎం - కార్డియాలజి, డాక్టర్ వరకల మహేందర్ ఎమర్జెన్సీ ఫిజిషియన్, డాక్టర్ సీనపెల్లి విజయ్ కుమార్ ఎండి పాథాలజీ, ఎన్.వీ రత్నం పర్ఫుజనిస్ట్ (వరంగల్) ద్వారా తెలుసుకున్న అమృత మల్టీ స్పెషాలిటీ ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ హాస్పటల్ అధినేత డాక్టర్ బాబురావు సాయికిరణ్ పరిస్థితి చూసి చలించిపోయారు. నేనున్నానంటూ.. నిరుపేద విద్యార్థికి భరోసానిస్తూ.. తనవంతుగా రూ. 27,000 హాస్టల్ ఫీజు కట్టేందుకు ఆర్థిక సాయం తన స్నేహితుల ద్వారా అందజేశారు. కాగా డాక్టర్ బాబురావు చూపిన దాతృత్వానికి, తన క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపాడు.

# సిపిఎం నాయకుడు ఈశ్వర్‌కు తమ్మినేని పరామర్శ

**జూలూరుపాడు, జూలై 05 (నవభూమి ప్రతినిధి)** ఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న సి పి ఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బానోత్ ఈశ్వర్ ను సి పి ఎం పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎం పి తమ్మినేని వీరభద్రం శనివారం ఆయన స్వగృహం కొమ్ముగుడెం లో పరామర్శించారు.

యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన తో పాటు పార్టీ నాయకులు పోతినేని సుదర్శన్, మండల కార్యదర్శి యాస నరేశ్,వెంకటి,మధు,లక్ష్మయ్య, బిచ్చు ఉన్నారు.



## వెంకటేశ్వరునికి ఘనంగా నిత్యకళ్యాణం



**ఎర్రుపాలెం, నవభూమి, జులై 5:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారికి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారు,అమ్మవార్లు ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శనమిచ్చారు.స్వామివారికి అర్చకులు పంచామృతాలతో సర్వాంగ అభిషేకం నిర్వహించారు.స్వామివారికి అమ్మవార్లకు నిత్యకళ్యాణం అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,అర్చకులు శ్రీనివాస ఆధ్వర్యంలో కంకణాల ధారణ,మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగ వైభవంగానిర్వహించారు.భక్తు లు స్వామివారిని అమ్మవారిని దర్శించు కుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళ భక్తులు పొంగళ్ళుచేసి స్వామి వారికి నివేదన సమర్పించారు.ఈ కార్య క్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్ర మూర్తి,సూపర్నెంటెడ్ విజయ కుమారి, సీనియర్అసిస్టెంట్ సోమయ్య,జూనియ ర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ,అర్చ కులు మురళీమోహన్ శర్మ,ఎం వెంకట రమణ,రాజీవ్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,చక్రధర్,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ మృతి

### కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**పాల్వంచ టౌన్ జూలై 5 నవభూమి ప్రతినిధి:** సీనియర్ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కాంట్రాక్టర్ పైడిపల్లి మనోహర్ రావు అనారోగ్యంతో మరణించారు. శనివారం పాల్వంచ పట్టణ పరిధి గట్టాయిగూడెం లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన భౌతిక కాయం మీద కాంగ్రెస్ జెండా కప్పి కొత్వాల తో పాటు కాంగ్రెస్ శ్రేణులు సంతాపం తెలిపారు. మనోహర్ కుమారుడు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, నాయకులు మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, ఎస్వీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణ, కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వరరావు, పులి సత్యనారాయణ, ధారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, మాలోత్ కోటి నాయక్, కాపా శ్రీను, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, డప్పు రాము, నల్లమల సత్యం, ఎస్కే షఫీ, కాటుమాల విజయబాబు, జగన్నాథం అజిత్, వేణు, రమేష్, చందు, కిరణ్, రాంబాబు, దాసరి యాకయ్య, ఎస్.కె భాషా తదితరులు పాల్గొన్నారు

## మొదటి త్రైమాసికంలో నూరు శాతం
# బొగ్గు రవాణా సాధించిన సింగరేణి

### ■ సీఎండీ బలరామ్ హర్షం

**కొత్తగూడెం జులై 5 నవభూమి ప్రతినిధి:** సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బొగ్గు రవాణాలో 100 శాతం, బొగ్గు ఉత్పత్తిలో 99 శాతం లక్ష్యాలను సాధించడం పై సీఎండీ ఎన్.బలరామ్ తన హర్షం ప్రకటించారు.ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు బొగ్గు రవాణా లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 103 శాతం తో కంపెనీ 166 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 160 లక్షల టన్నులు కాగా, 99 శాతం తో కంపెనీ 159.9 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి సాధించింది. శనివారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ నుంచి సంస్థ సీఎండీ .ఎన్.బలరామ్ సంస్థ డైరెక్టర్లతో, అన్ని ఏరియాల్లోని జీఎంలతో త్రైమాసిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో కూడా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఉత్పత్తి కుంటు పడకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జులై నెలకు నిర్దేశించిన లక్ష్యాలు సాధించడం కోసం రోజుకు 2.15 లక్షల టన్నుల బొగ్గు రవాణా, 1.80 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ ఏరియా ప్రగతిపై సంబంధిత ఏరియా జీఎంతో సమీక్షించారు. ఉత్పత్తికి అవరోధంగా ఉన్న అంశాల పైన ఆయన అప్పటికప్పుడే ఆదేశాలు జారీ చేశారు. కాగా కొత్తగూడెంలో అన్ని అనుమతులు మంజూరైన వీకే ఓపెన్ కాస్ట్ గని భూమి పూజ కార్యక్రమాన్ని ఈ నెలాఖరులో నిర్వహించాలని అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇల్లందు జేకే కోల్ మైన్, గోలేటి కోల్ మైన్ కు సంబంధించిన పర్యావరణ, అటవీ శాఖ అనుమతులకు సంబంధించి ప్రయత్నాలు మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆయన బొగ్గు నాణ్యతా ప్రమాణాల పెంపుదలకు తీసుకుంటున్న చర్యలపై నిశితంగా చర్చించారు. వినియోగదారులకు




ఇస్తామన్న గ్రేడ్ బొగ్గును సరఫరా చేయడానికి ప్రతీ ఏరియాలో సిహెచ్ పి లలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కోరారు. అలాగే రక్షణకు సంబంధించి ప్రతీ గనిలో రక్షణ ఆడిట్లను నిర్వహించాలని, రక్షణ లోపాలు లేకుండా సవరించాలని ఆయన సేఫ్టీ విభాగం వారిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ లో ప్రారంభమైన బొగ్గు ఉత్పత్తి పై కూడా ఆయన సమీక్షించారు. అక్కడ ఉత్పత్తి అవుతున్న బొగ్గును సమీపంలోని చండిపడా రైల్వే సైడింగ్ కు రవాణా చేయడానికి తగు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డి. సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి సూర్యనారాయణ(ఆపరేషన్స్ ), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ ), గౌతమ్ పొట్రు (పా), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్.డి.ఎం సుభాని,అడ్వైజర్ (ఫారెస్ట్రీ) మోహన్ పరిగెన్, జీఎం (సి పి పి) ఏ.మనోహర్, కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి

### ■ హిందువుల మొదటి పండుగ తొలి ఏకాదశి

**ఖమ్మం నవభూమి జూలై 6:** ఈ తొలి ఏకాదశి పర్వదినం నుంచే పండగలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి వరసగా వినాయక చవితి, దసరా , దీపావళి , సంక్రాంతి పండగలు ఒకదాని తర్వాత ఒకటి వస్తాయి.

ఏకాదశి అత్యంత ముఖ్యమైన ఉపవాసాలలో ఒకటి. హవన యజ్ఞం, వేద ఆచారాల కంటే ఏకాదశి ఉపవాసం ఎక్కువ ఫలవంతమైనదిగా చెబుతారు. ఈ రోజున విష్ణువును పూజించి, ఉపవాసం ఉండటం ఆచారం.

హైందవ సంప్రదయంలో తొలి ఏకాదశి పండుగకి విశేషమైన స్థానముంది. దీన్నే చశయని ఏకాదశి లేదా చహరివాసరం లేదా పేలాల పండుగ అని కూడా పిలుస్తారు. జూన్ 26 నుంచి ఆషాఢ మాసం ప్రారంభమైంది. లిఈ ఏడాది 2025 చజులై 6వ తేదీన ఈ తొలి ఏకాదశి పండుగ జరుపుకోనున్నారులి. ఏకాదశి అంటే 11 అని అర్థం. ఇందులో విశేషం అంటే ఏమిటంటే.. మనకుండే 5 చజ్ఞానేంద్రియాలు,

5 కర్మేంద్రియాలు.. వీటన్నింటినీ కలిపి పనిచేయించే మనస్సు (అంతరేంద్రియం). ఈ 11 ఇంద్రియాలు ఏకోన్ముఖంగా శ్రద్ధతో శ్రీ చమహావిష్ణువును స్మరించే సమయమే ఈ చఏకాదశి పండుగ. ఈ నేపథ్యంలో తొలి ఏకాదశి పండుగ విశిష్ట, పూజా విధానం గురించి తెలుసుకుందాం..

సాధారణంగా ఒక ఏడాదికి 24 ఏకాదశులు వస్తాయి. వీటిలో చఆషాఢ శుద్ధ ఏకాదశి నాడు వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశిగా పిలుస్తారు. హిందూ పురాణాల ప్రకారం.. శ్రీమహావిష్ణువు క్షీరసాగరంలో శేషతల్పంపై సుమారు 4 నెలల పాటు శయనిస్తాడు. అనంతరం అక్టోబర్ లేదా నవంబర్ నెలల్లో వచ్చే చకార్తీక శుద్ధ ఏకాదశి (ప్రబోధినీ ఏకాదశి) రోజున శ్రీమహావిష్ణువు తిరిగి మేల్కొంటాడట. శ్రీ మహావిష్ణువు నిద్రించే ఈ 4 నెలల్ని చాతుర్మాసాలుగా అభివర్ణిస్తారు. తొలి ఏకాదశి నుంచి ఈ నాలుగు నెలల పాటు చాతుర్మాసదీక్షను ఆచరిస్తారు.

వాస్తవానికి ఈ పరిణామాలను పరిశీలిస్తే.. ఈ సమయంలో ప్రకృతిలో జరిగే మార్పులే (పంచ భూతాలు, సూర్య చంద్రులు, గ్రహాల గమనాలు) సంకేతంగా చెప్పుకోవచ్చు. ఈ సమయంలో బాగా గమనిస్తే.. ఉత్తర దిశగా ఉన్న సూర్యుడు తొలి ఏకాదశి రోజు నుంచి దక్షిణ దిశకు వాలుతున్నట్లు కనిపిస్తాడు. ఈ విధంగా సూర్యుడు దక్షిణ దిశకు మరలినట్లు కనిపించడం చదక్షిణాయన ప్రారంభాన్ని సూచిస్తుంది. అంతే కాకుండా ఇదే మాసంలో చాతుర్మాస వ్రతం కూడా ప్రారంభం అవుతుంది. ఎంతో మహిమాన్వితమైన ఈ తొలి ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచరిస్తే అశ్వమేధ యాగం చేసినంత, 60 వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యఫలం లభిస్తుందని ఈ తొలి ఏకాదశి వ్రత మహత్యాన్ని గురించి హిందూ పురాణాలు చెబుతున్నాయి. మహాసాధ్వీ సతీ సక్కుభాయి ఈ ఏకాదశి వ్రతాన్ని ఆచరించి మోక్ష సిద్ధి పొందని కూడా చెబుతారు. అంతటి విశిష్టత కలిగిన ఈ ఏకాదశి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఆచరించడమే మన కర్తవ్యం. తొలిఏకాదశి రోజు ఏం చేయాలి? ఈ ఏకాదశి రోజున చఉపవాసం ఆచరించాలి. ఒకవేళ కుదిరితే రాత్రంతా జాగరణ చేయాలి. నిర్మలైన మనస్సుతో విష్ణు సహస్రనామ పారాయణ, విష్ణు భాగవతాన్ని పఠించడం చేయాలి. మరుసటి రోజు అంటే ద్వాదశి నాడు సమీపంలోని దేవాలయానికి వెళ్లి ఉపవాస దీక్షను విరమించాలి. ఈ తొలి ఏకాదశి రోజున ఆవును పూజిస్తే విశేష ఫలితాలు కలుగుతాయని కూడా చెబుతారు. తొలి ఏకాదశి రోజు పేలాల పిండిని తప్పక తినాలని పెద్దలు చెబుతారు. పేలాలు పితృ దేవతలకు ఎంతో ఇష్టమట. అలాగే.. ఈ కాలంలో వాతావరణ పరిస్థితులు కూడా మార్పులు వస్తాయి కాబట్టి శరీరానికి పేలాల పిండి వేడిని కలగజేస్తుందట. కనుక ఏకాదశి రోజు ఆలయాల్లో పేలాల పిండిని ప్రసాదంగా పంచడం ఆనవాయితీగా ఇప్పటికీ వస్తోంది.

**సేకరణ.. వితరణ ఆమంచి సురేష్**

## చెరువుల శాశ్వత పరిష్కారానికి చర్యలు

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 5:** హఫీజ్ పేట డివిజన్ పరిధిలోని కైదమ్మ కుంట చెరువు సుందరీకరణలో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్న చెరువు పునర్జీవనంలొ భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులను ఇరిగేషన్, రెవెన్యూ, జలమండలి అధికారులతో కలిసి పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ కైదమ్మ కుంట చెరువు అభివృద్ధి పనులు వర్షాకాలంలోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. శాశ్వత పరిష్కారం దిశగా చెరువును అభివృద్ధి చేపట్టడం జరిగిందని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని తెలియచేసారు.

# ఘనంగా డిఎస్పీ పుట్టినరోజు వేడుకలు

**కొత్తగూడెం జులై 5 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం డిఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం డిఎస్పీ కార్యాలయంలో పట్టణ ప్రముఖులు, పోలీసులు, వైద్యులు, వ్యాపారవేత్తలు, న్యాయవాదులు, విలేకరులు, పుష్పగుచ్చాలు అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సేవలను ప్రశంసించారు. ముక్కు సూటిగా పనిచేస్తారని, బాధితుల వైపు నిలబడతారని పలువురు ప్రసంశించారు.








# అన్నదాత నర్సరీని ప్రారంభించిన నరేష్ రెడ్డి




**తిరుమలయపాలెం నవభూమి జూలై 05** మండల పరిధిలోని తిప్పారెడ్డి గూడెం గ్రామ సమీపంలో నూతనంగా ఏర్పాటుచేసిన అన్నదాత నర్సరీని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరోలు సొసైటీ చైర్మన్ రామ సహాయం నరేష్ రెడ్డి శనివారం ప్రారంభించారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ తక్కువ ధరకు మిరప వంగ టమాట అన్ని రకాల వంగడాలను అందించేందుకు అన్నదాత నర్సరీ కృషి చేయాలని ఈ సందర్భంగా నర్సరీ యజమానులకు సూచించారు రైతులకు ఎంతో మేలు కలిగే విధంగా ఈ అన్నదాత నర్సరీ ఉపయోగపడాలని కోరారు ఈ కార్యక్రమంలో బి నరేష్ పి నరేందర్ సుధాకర్, ఉపేందర్ పి రమేష్ వెంకన్న వేల్పుల వీరన్న శ్రీనివాస్ రాంబాబు రాజేష్ తదితరులు పాల్గొన్నారు




**ఇంటి గ్రేటెడ్ హాస్టల్‌కు భూమి పూజ**

సుబ్లేడ్ గ్రామంలో నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ హాస్టల్ భవన సముదాయానికి శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కోటి 70 లక్షల రూపాయలు ఈ భవన నిర్మాణానికి మంజూరు చేశారని ఆయన చెప్పారు ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈ సయ్యద్ బాజీ కాంట్రాక్టర్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు సుమన్ రెడ్డి వెంకట్ నారాయణ గంధసిరి నవీన్ పాల్గొన్నారు

# పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత




**పాల్వంచ టౌన్ జూలై 5 నవభూమి ప్రతినిధి:** పల్లె పల్లెనా చల్లని గాలులు విచాలన్న మొక్కలు నాటాలి చెట్లను నరకొద్దు సమాజంలో పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడం సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. శనివారం పాల్వంచ మండలం పరిధిలోని సోముల గూడెం సొసైటీ ధాన్యం కొలుగోలు కేంద్రం వద్ద కొత్వాల తో పాటు సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మొక్కలు పెంచడం వలన పర్యావరణ కాలుష్యం నివారణ జరుగుతుందన్నారు. వర్షాలు కురుస్తాయని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, పాలకవర్గ సభ్యులు చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్య కిషన్, సీఈవో జి లక్ష్మీనారాయణ, సోముల గూడెం పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్యామ్, మాజీ ఎంపీటీసీ భూక్య శంకర్, గ్రామస్తులు కళారావు, కలకొండ నరసింహారావు, జగదీశ్వర్ రావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరి బా పాఠశాలలో మొక్కలు నాటిన బిజెపి నాయకులు

**జూలూరుపాడు, జూలై 05 (నవభూమి ప్రతినిధి)-** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన, దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పై నీతివంతమైన ప్రజా సంక్షేమ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నిజమైన పాలన అందించిన ఘనత బి జె పి పార్టీ కి దక్కిందన్నారు. దానికి గుర్తుగా మొక్కలు నాటినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం అధికారి పద్మజ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్,సిరిపురపు ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షుడు భూక్య రమేష్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి సిరిపురపు పుల్లారావు,గోపాల్ రావు,గుగులోత్ రాంబాబు,నర్వనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మోసానికి బహిరంగ ప్రకటన!

### భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ ఆర్గనైజేషన్ పేరుతో వసూళ్లు





**కొత్తగూడెం జులై 5 నవభూమి జిల్లా బ్యూరో:** గద్దెల రమేష్ అనే ఒక వ్యక్తి పేరుతో శనివారం భారత్ స్కాట్ అండ్ గైడ్స్ డిస్టిక్ కమిషనర్ అని చెప్పుకుంటూ ప్రతీ మండలంలో స్కౌట్స్ మాస్టర్ పోస్ట్స్ ఉన్నాయని, 18వేల రూపాయల జీతంతో మండలాలలో స్కౌట్ మాస్టర్లను నియమిస్తామని 6వ తేదీ ఆదివారం పాల్వంచలో ఇంటర్వ్యూలకు రావలసిందిగా వే టు వే న్యూస్ ఛానల్‌లో ప్రకటన ఇవ్వడం జరిగింది. ఇది మోసపూరితమైనటు వంటి ప్రకటన, ఇప్పటివరకు ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఇలాంటి ప్రకటనలు ఎప్పుడూ ఇవ్వలేదు కనుక అలాంటి మోసపూరిత ప్రకటనలు ఎవరూ కూడా నమ్మవద్దని, ఎవరూ ఎలాంటి అమౌంట్ ఎవరికీ కట్టవద్దని, ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ ముత్తబోయిన శ్రీనివాసరావు, జిల్లా కమిషనర్ యూ. ఆనంద్ కుమార్, ఆర్గనైజింగ్ కమిషనర్ చలపతి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బికేఎంయు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు



**సత్తుపల్లి, నవభూమి, జులై 5 :** సిపిఐ అనుబంధ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దండు ఆదినారాయణ ఏకగ్రీవ ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య, జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం జిల్లా మహాసభ కొణిజర్లలో జరిగిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో అనేక పోరాటాల నాయకత్వం వహించారన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, ఉపాధి హామీ కూలీల సమస్యలపై అనేక ఆందోళనలు నిర్వహించారన్నారు. చెరుకుపల్లి, యాతాలకుంట లో పోడు భూములకు పట్టాలు ఇప్పించారన్నారు. ఇళ్ల స్థలాలు సాధించారన్నారు. వేంసూరు ఎర్రగుంటపాడు గ్రామాల్లో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి పేదలకు ఇల్లు సాధించి పెట్టారన్నారు. సత్తుపల్లి పట్నంలో ఇళ్ల స్థలాల పోరాటం నిర్వహించి పేదలకు పట్టాలు సాధించి పెట్టారన్నారు. దండు ఆదినారాయణ పోరాట పటిమను గుర్తించిన జిల్లా నాయకత్వం వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకుందన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎస్కే రంజాన్ బి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పాలకుర్తి వీరయ్య, రామలక్ష్మి, కిన్నెర మారయ్య, ధారబోయిన రాజు ఎన్నికయ్యారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రావు ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం హబ్సి గూడ చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా ఆవిష్కరణలో పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగతో కలిసి పాల్గొనడం జరిగింది,ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు.

# త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన జమలాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి





**ఏర్రుపాలెం, నవభూమి, జులై 4:** మండల పరిధిలోనిజమలాపురంఉన్నత పాఠశాల లో 10వతరగతిలో మండల మొదటి స్థానం సాధించిన జమలాపురం గ్రామానికి చెందిన విద్యార్థి పాముల వరుణ్ సందేశ్ బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించారని హెచ్ఎంనాగులంచజ్యోతి శ్రీతెలిపారు .ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జమలా పురం ప్రభుత్వపాఠశాలలో చదివి త్రిబుల్ ఐటీలో సీటు సాధించడం పాఠశాలకు గ్రామానికి గర్వంగా ఉందన్నారు.ఉత్తమ బోధనతో పాటు విద్యార్థులుఎలాఉండాలి అనేదానిపై దిశా నిర్దేశం చేసే పాఠశాల ఉపాధ్యాయుల సారధ్యంలో చక్కటి క్రమ శిక్షణతో పట్టుదలతో శ్రమించి పబ్లిక్ పరీక్ష లలో మండల టాపరుగా నిలిచాడని అన్నారు.తెలంగాణరాష్ట్రానికి తలమాని కంగా నిలిచే బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన వరుణ్ సందేశ్ పాఠశాల విద్యా ర్థులందరికీ ఆదర్శంకావాలన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని ఆత్మవిశ్వాసంతో ఉపాధ్యాయుల మార్గ నిర్దేశికత్వంలో క్రమశిక్షణతో దేనినైనా సాధించవచ్చునని వరుణ్ సందేశ్ నిరూపించాడని కొనియా డారు.వారి తల్లిదండ్రులు కూడా కుమారుని చదువుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా పంపేవారని అన్నారు. అనంతరం వరుణ్ సందేశని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్య క్రమంలో జమలాపురం ఆలయ మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి, ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాస రావు,లక్కిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మణ రావు, ఉపాధ్యాయులు బాలకృష్ణ,వీర మాచినేని వత్సలాదేవి, పద్మజ,సోమలక్ష్మి, యాకోబు, తిరుమల, సుమలత,కె లక్ష్మీ, శ్రీను, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోనె శ్రీకాంత్‌కు ఘన సన్మానం





**కొత్తగూడెం జూల్కై 5 నవభూమి ప్రతినిధి:** ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి సింగరేణి విశ్రాంత ఏ.జీ.ఎం, ప్రకృతి ఆశ్రమం గౌరవ ఉపాధ్యక్షులు గోనె శ్రీకాంత్ బి దయా కుమారి దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సభకు అతిథులుగా హాజరైన వక్తలు మాట్లాడుతూ... శ్రీకాంత్ శేష జీవితం సామాజిక అభివృద్ధి కార్యక్రమాలకు, రాజ్యాంగ పరిరక్షణకు, పర్యావరణ ప్రకృతి సంరక్షణలకు వెచ్చించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించి, అంచలంచలుగా ఎదిగి, 36 సంవత్సరాలు సంస్థలో పనిచేసే, ఏజీఎంగా కొత్తగూడెంలో రిటైర్మెంట్ పొందడం గర్వకారణంగా ఉందన్నారు. తన శేష జీవితాన్ని కుటుంబ సభ్యుల అభ్యున్నతితో పాటు, సామాజిక సమస్యలు పరిష్కారం కోసం కొంత సమయాన్ని కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఘనంగా సన్మానించిన ప్రకృతి ఆశ్రమం సభ్యులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఆశ్రమం కో ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో అతిథులుగా ఆశ్రమం గౌరవ అధ్యక్షులు, విశ్రాంత ప్రిన్సిపాల్, డాక్టర్ బత్తుల కృష్ణయ్య, గౌరవ సలహాదారులు పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, సింగరేణి విశ్రాంత జిఎం, బహుజన ఐక్యవేదిక కన్వీనర్ శనగ వెంకటేశ్వర్లు హాజరు కాగా, డాక్టర్ జి. కనకరాజు, బుద్ధిస్ట్ కొచ్చర్ల కమలా రాణి, కే హెచ్ ప్రసాద్, అంబేద్కర్ రైటిస్ తుంపురు శివ, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, ప్రముఖ సింగర్ మేదర వెంకట ముత్యం, దయాసాగర్, జెట్టి మోహన్, తమ సందేశాలను అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ దంపతులకు మొక్కల ప్రేమికులు చిన్నారులు నైనిక రజ్వా, మహమ్మద్ అఫాన్ లు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. టి. రాయలింగు, రగన్ బాబు, శనగ ప్రభాకర్, శనగ స్వామి, గండూరీ సంజీవరావు, జరీనా బేగం, శోభారాణి, క్రాంతిలు పాల్గొన్నారు

# కార్పొరేటర్,అధికారులతో సమీక్ష సమావేశం



**ఉప్పల్ -నవభూమి:** రానున్న బోనాల పండుగలు వరుసగా వచ్చే పండుగల దృష్ట్యా ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్,ఆంజనేయులు,కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా శానిటేషన్, హైడ్రా, హార్టికల్చర్,ఎలక్ట్రికల్ మరియు రాంకీ సిబ్బంది ముఖ్య అంశాలపై చర్చించారు. ముఖ్యంగా డివిజన్‌లో నెలకొన్న శానిటేషన్ సమస్యలపై సమగ్రంగా చర్చ జరిగింది.హార్టికల్చర్ ఎలక్ట్రికల్ విభాగాల మధ్య సమన్వయ లోపం ఉన్న విషయాన్ని గుర్తించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మాన్సూన్ తరవాత కొత్తగా ఏర్పాటైన హైడ్రా టీమ్ విధి విధానాలపై చర్చ జరిగింది.బోనాల సందర్భంగా, ప్రత్యేకించి ఆషాఢ మాసం నేపథ్యంలో వ్యాధుల వ్యాప్తి నివారణకు అవసరమైన జాగ్రత్తలపై డిప్యూటీ కమిషనర్ స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు. ప్రతి ఒక్క ఎస్ఎఫ్ఐ జవాన్ తన విధులను క్రమబద్ధంగా నిర్వహించాలనీ,కట్టుబాటు లేకపోతే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే ఎలక్ట్రికల్,హార్టికల్చర్ శాఖల మధ్య సమన్వయంతో పని జరిగేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు,ఈ సమావేశంలో శానిటేషన్ డీఈ చందన,రామంతపూర్ ఎలక్ట్రికల్ ఏఈ లావణ్య, హార్టికల్చర్ ఏఈ శ్రీనివాస చారి, హైడ్రా ఇంచార్జ్ వీరేంద్ర కుమార్,రాంకీ సూపర్వైజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆలోచన వ్యాప్తి కోసం మరో పోరాటం

## దళిత, బహుజనుల సంఘాల జేఏసి రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు



**కొత్తగూడెం జులై 5 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం కోసం మూల స్తంబాలుగా నిలువబడి నిరహార దీక్ష చేసిన అంబేద్కర్ విగ్రహ సాధన కమిటీకి ఘనంగా సన్మానించిన దళిత, బహుజన సంఘాల జే.ఏ.సి. నాయకులు. మొదటిగా డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అందరివాడు, నిరహార దీక్షకు పూర్తిగా సహకరించిన లగడపాటి. రమేష్ చేతుల మీదుగా పూల దండ వేసి, ఘనమైన నివాళ్లు అర్పించిన,అనంతరం విగ్రహ సాధన కమిటీకి వేల్పుల. నరసింహరావు, సిద్దెల రవి, సిద్దెల తిరుమలరావు, కశిమెల్ల రమేష్, దేపంగి వెంకటరమణ లను పూల మాల, శాలువతో ఘనంగా సన్మానించి జై భీమ్ లు తెలిపినారు. మోదుగు జోగారావు మాట్లాడుతూ విగ్రహ సాధన కమిటీకి నిరాహాదీక్ష చేస్తున్న సమయంలో సంఘీభావం తెలిపిన. ప్రజాసంఘాల, రాజకీయపార్టీ, కులసంఘాల, విద్యార్థి, మహిళా సంఘాల నాయకులకు, మున్సిపాలిటీ నుంచి సంఘీభావం తెలిపిన కౌన్సిలర్ లకు అన్ని వర్గాల వారికి పేరు, పేరున జై భీమ్, ఉద్యమ నమస్కారాలు తెలిపినారు. త్వరలో వీరందరతో కలిపి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజశేఖర్, రాజేంద్ర, ఇస్రం పుల్లయ్య, ఏడుకొండలు, సంజీవ్, కుమార్ తదితరులు పాలుగోన్నారు.

# తేజవత్ వీరన్నకి తీవ్ర సంతాపం

## ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు రాజ్ పుత్



**మహబూబాబాద్ టౌన్ జులై 5 నవభూమి ప్రతినిధి:** తేజవత్ వీరన్న 20 ఏళ్ళ కుమారుడు విద్యుదాఘాతంతో ఆకస్మికంగా మరణించడం హృదయ విదారకమైన విషయం. ఈ కుటుంబం తీవ్ర మానసిక వేదనలో ఉండటంతో పాటు ఆర్థికంగా కూడా కష్టాల్లో ఉంది. మానవతా దృక్పథంతో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ తన వంతుగా నేను రూ.12,600 లు సహాయం అందించారు. ఈ దుఃఖ సమయంలో మనందరం కలిసి వీర కుటుంబానికి మానసిక, ఆర్థిక మద్దతుగా నిలబడాలని, మీ వంతు సహాయాన్ని అందిస్తూ, ఈ కుటుంబానికి తోడుగా నిలుద్దాం అని చెప్పారు. ఇలా జరిగిన విషాద సంఘటనలు ఎవరికీ జరగకూడదని, అటువంటి కుటుంబాలకు మనం అందించగల చిన్న సహాయం కూడా వారికి పెద్ద సహాయంగా మారుతుందని రాజ్ పుత్ అన్నారు.

# జై స్వరాజ్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా లీగల్ సెల్ ఇంఛార్జిగా పఠాన్ అక్బర్ ఖాన్ నియామకం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లాకు జై స్వరాజ్ పార్టీ లీగల్ సెల్ ఇంఛార్జిగా పఠాన్ అక్బర్ ఖాన్ ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ శనివారం నియమించారు.

# అడ్డు తగులుతున్న అర్చకునిపై చర్యలు తీసుకోవాలి

- లక్ష్మీపురం గ్రామస్తులు





**కల్లూరు, నవభూమి, జూలై 5:** కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో ఉన్న రామ మందిరంలో ధూప దీప నైవేద్యం వంటి పూజా కార్యక్రమాలు జరగకుండా అడ్డుపడుతున్న అర్చకులు భైరవబొట్ల నరసింహారావు పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు రాయల కోటయ్య, భూక్య విజయ్, ధనికుల నాగయ్య, భూక్య రవి తదితరులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న రామాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న నరసింహారావు నిత్యం జరగాల్సిన పూజా కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించడ లేదనిఆ రోపించారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ వారి దృష్టికి తీసుకుని వెళ్ళగా అధికారులు స్థానికుల విజ్ఞప్తి మేరకు అన్ని కోణాల నుండి పరిశీలించి 14- 6- 2025 నుండి నరసింహారావును విధుల నుండి తొలగించారని అన్నారు. అంతేకాక



నరసింహారావుకు రావలసిన పాత బకాయిలను రూ.99 వేలు గ్రామస్తుల సమక్షంలో స్థానికులు చెల్లించినట్లు తెలిపారు. తదుపరి గ్రామస్తులు వేరే అర్చకులను నియమించుకోగా అతని రానీయకుండా అడ్డుతగులుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఆలయంలో నెలకొన్న సమస్యను పరిష్కరించి, అతనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ సింగ్, బానోతు కృష్ణ, ఇస్లావత్ వెంకటేశ్వర్లు స్థానికులు ఉన్నారు.

# అవసరాలకు అదనంగానే స్టాక్

## జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య

**కారేపల్లి, నవభూమి జూలై 5:** మిర్చిపంట దిగుబడి తగ్గటం రేటు హెచ్చుతగ్గులతో ఈ ఏడాది మిర్చి పంట విస్తీర్ణం తగ్గించి ప్రత్యామ్నాయ పంటలు వేస్తున్నారని జిల్లావ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య అన్నారు. శనివారం కారేపల్లి మండలంలో పంటలను పరిశీలన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటను జూన్ చివరి మాసం వరకు వేశారన్నారు. జిల్లాలో పత్తి విస్తీర్ణం సుమారు 2.50 లక్షల ఎకరాలు సాగు చేశారని తెలిపారు. మిర్చి తగ్గించి పత్తి సాగు పెరిగిందన్నారు. ఎరువులు అవసరాలకు మించి అందుబాటులో ఉంచాలని రైతులు ఎలాంటి అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గత నాల్గు ఏండ్ల ఎరువుల అవసరాలను బేరిజూ వేసి ఎరువులను నిల్వ ఉంచటం జరిగిందన్నారు. రైల్వే లేక్ పాయింట్ ఖమ్మం నుండి పందిళ్లపల్లికి మార్చటం వలన మార్చి, ఏప్రిల్ మాసంలో యూరియాకు కొంత ఇబ్బంది వచ్చినా దానిని అధికమించామన్నారు. జూల్కె అవసరాలకు సరిపడ యూరియా అందుబాటు ఉందని, అగష్టు మాసం అవసరాలకు తగిన ఎరువులను దిగుమతి చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సీజన్ మొత్తానికి సరిపడ ఎరువులను ఒకేసారి తీసుకోకుండా ప్రస్తుత అవసరాలకు సరిపడి మాత్రమే తీసుకోవాలని సూచించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో



యూరియా వాడాలని రైతులకు సూచించారు. నానో యూరియా, డీఏపీతో ఎరువు వృధాకాకుండా మొక్కలకు సరిపడ అందుతుందన్నారు. దీంతో రైతుకు పెట్టుబడి తగ్గటంతో పాటు పంటకు మంచిదన్నారు. ఎరువులను ఎంఆర్పీ ధరలకు మించి అమ్మినా, బ్లాక్ చేసిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఏవో వెంట ఏవో బీ.అశోక్‌కుమార్, ఏఈవో బీ.నరేష్,సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు, రైతులు పాల్గన్నారు

# రైతులకు అందుబాటులో ఏఐ టెక్నాలజీ

- మొబైల్ ఫోన్ ద్వారా శాటిలైట్‌తో ఎఐ టెక్నాలజి
- పంట రోగ ముందస్తుగా నిర్ధారణ
- తక్కువ కూలీ ఖర్చుతో అధిక దిగుబడి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 5:** కృషివాస్ సంస్థవారితో పలుదఫాలుగా నిర్వహించిన సమావేశాలలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంస్థ వారికి యాప్ లో చేయాల్సిన మార్పుల గురించి, సలహాలు సూచనలు ఇచ్చి, ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించిన విషయం విదితమే. తదనుగుణంగా కృషివాస్ సంస్థ వారు తమ యాప్ లో మార్పులు చేసుకొని, ఫీల్డ్ లో పర్యవేక్షించిన అనంతరం, సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషివాస్ సంస్థ ప్రతినిధులతో సమా వేశయమయ్యారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వారు తయారుచేసిన ఏఐ టెక్నాలజీతో శాటిలైట్ ఇమెజింగ్ ద్వారా ముందస్తుగానే పంటలకు వచ్చే చీడ పురుగులు, రసం పీల్చే పురుగులను గుర్తించి, వాటిని మొదట్లోనే నిరోధించేవిధంగా టెక్నాలజీ గురించి మంత్రిగారికి వివరించారు. అంతేకాకుండా పంట బయటకు కనిపించే వాటినే కాకుండా పంట



అంతర్గతంగా ఉన్న రోగాన్ని కూడా గుర్తించి దానికి నివారణ చర్యలు కూడా సిఫార్సు చేస్తుందని, దీనిద్వారా వాటికి కావాల్సిన నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. పొలంలో ఎక్కడ ఏ ప్రాంతంలో ఏ మొక్కకు తెగులు సోకిందో ముందు గానే గుర్తించి దానికి పిచికారి చేయాల్సిన మందును కూడా మనకు చెబుతుందన్నారు. దీంతో సంబందిత రైతు ఆ పంటకు పిచికారి చేసి పంటలను సరైన సమయానికి సంరక్షించుకోవచ్చని, అసలు పొలం దగ్గరకి పోకుండా కూడా ఈ యాప్ ద్వారా పంట స్థితిగతులను తెలుసుకోవచ్చని మంత్రిగారికి చెప్పారు. రైతుపంట ఎంత వేశారు, ఎన్ని ఎకరాలలో వేశారు అన్న డేటా కూడా రియల్ టైంలో వ్యవసాయ అధికారులకు లభిస్తుందని అన్నారు. ఎక్కడైతే తెగుళ్ళు ఏర్పడుతుందో, దానినే ముందుగా గుర్తించి, నివారణ దిశగా చర్యలు తీసుకోవడం వలన రైతులకు మిగతా పొలానికి తెగులు ఏర్పడకుండా నివారించి, తక్కువ కూలీ ఖర్చుతో, అధిక దిగుబడి పొందే అవకాశం కలుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఈ ఏఐ యాప్ ద్వారా మరిన్ని ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు.